

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


| | | |
|---|---|---|
| సంపుటి : 07 | **నేపథ్యం:** | ఆషాడ శుద్ధ పౌర్ణమి |
| సంచిక : 1 | **మార్గ-బంధువు** | జులై 3, 2023 |


| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | . శ్రీ సార్ ఈ సత్సంగం లో మాయ ను దాటుటకు సద్గురుని శరణు పొందే విధానము ఎన్నో సన్నివేశాలతో వివరిస్తారు: http://saimastersevatrust.org/Speeches/sir_Warning.mp3 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ఏక ఏవ పరో భందు: విషమే సముపస్థితే
గురో సకల ధర్మాత్మా తస్మై శ్రీ గురవే నమః

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | |
| 2 | భక్తుల అనుభవాలు | |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్  లెటర్లు | |
| 5 | సార్ సత్సంగం | |
| 6 | మహాత్ముల వాక్యాలు | |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

---

# సంపాదకీయం

## ఓం సాయిరాం - మార్గబంధువు

సద్గురువు సర్వసమర్థుడైనప్పటికీ ఎవ్వరినీ “వారి వారి శక్తికి మించి ఆత్మపథం లోకి లాగజూడరు” అని శ్రీ సాయి లీలామృతంలో మాష్టరు గారు వివరించారు. తమని ఆశ్రయించిన వారి జీవన యాత్రలో వారికి అడుగడుగునా తోడుగా నిలిచి ఆపదల్లో ఆదుకోవటమే కాక, ఐహిక పారమార్థిక విధుల్లో ఉన్నతికి బాటలు వేయటంతో పాటు, వారి వారి సంస్కారాలకనుగుణంగా తప్పొప్పుల్ని సరిదిద్దుతూ మార్గమంతా ఏకైక ఆత్మబంధువుగా నడిపించటం అందరి మహాత్ముల వ్యవహారశైలుల్లో చూడవచ్చు .

శ్రీ సాయి, తన తల్లికి చెప్పకుండా రామేశ్వరం బయలుదేరిన హరిభావూఫన్సే ను "తల్లి రామేశ్వరం అంత పవిత్రమైనదని" చెప్పి అతనిని తిరిగి ఇంటికి పంపించారు. కానీ మానస సరోవరానికి బయలుదేరిన సన్యాసి విజయానంద స్వామి తన తల్లికి జబ్బు చేసిందని ఇంటికి వెళతానంటే "ఇంత మమకారముంటే ఎలా సన్యసించావు" అంటూ అనుమతి నిరాకరించారు.

ఒకసారి తాము 12 సంవత్సరాలు కేవలం వేపాకు తిని జీవించామని చెబుతూ, "ఏమిటి ఒకటి రెండు రోజుల ఉపవాసానికి కూడా తట్టుకోలేవా" అని ఒక భక్తుని మందలిస్తూనే, అటువంటి ఉపవసించే అలవాటు లేని బల్వంత్ నాచ్నే భోజనం చేయడం కోసం "భోజనమయ్యాకనే ఆరతి జరుగుతుంది" అని పట్టుదలగా అన్నారు. మరోవంక 'శ్రీ గురుచరిత్ర' 108 పారాయణలు చేసిన కుశాభావు ఏకాదశి ఉపవాసం చేస్తుంటే దానిని సమర్థిస్తూ శ్రీ సాయి తాము కక్కిన కాంద (ఉల్లిగడ్డ) / కందమూలాల ముక్కలను మహాప్రసాదమైన గురూచ్ఛిష్టంగా అతనికి అనుగ్రహించారు. దాదాపుగా అంతే గొప్ప అదృష్టంగా తమ పాదాల చెంత ఉబికి వచ్చిన గంగాజలాన్ని నోటిలో పోసుకోకుండా కేవలం తలపై చల్లుకుని ఆ సువర్ణావకాశాన్ని జారవిడుచుకున్న దాసగణుకి భవిష్యత్తులో నాందేడ్ వద్ద నున్న బ్రహ్మచారి రూపంలో అతడు పోగొట్టుకున్నదేమిటో అతనికి తెలియపరిచారు. వీటన్నింటిలోనూ సాయి మిధ్యాచారాల్ని నిరసిస్తూ 'సంపూర్ణ శరణాగతి' చేసిన వారిని ఎట్లా అనుగ్రహించారో చూడవచ్చు.

శ్రీ సాయిని ప్రతి శ్వాసలోనూ, తలపులోనూ నింపుకున్న శ్రీ భరద్వాజ మాష్టరు గారు విద్యానగర్ మందిర స్లాబు నిర్మాణ సమయంలో వాన పడే వాతావరణ సూచనలు ఉన్నా "వారు పడగొట్టాలి అనుకుంటే

నిలబెట్టగలమా? వారు నిలబెట్టాలి అనుకుంటే పడగొట్టగలమా ?" అంటూ సంపూర్ణ శరణాగతితో కట్టుబడి కొనసాగించి 'ఔరా' అనిపించిన అత్యద్భుత లీల జగద్విదితమే. తరువాతి కాలంలో ఒంగోలుకి కాపురం మార్చాల్సి వచ్చినా, అక్కడ సామాన్య మానవులెవరూ భరించలేని కష్టాలనెన్నో ఎదుర్కోవాల్సి వచ్చినా చెక్కుచెదరని శ్రద్ధ - సబూరీలతో విశ్వరూపుడైన సద్గురునికి మాష్టరుగారు చూపిన సంపూర్ణ శరణాగతి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమే.

విద్యానగర్లో గానీ, ఒంగోలులో గానీ తమను ఆశ్రయించిన వారికందరికీ ఆర్థిక, పారమార్థిక ఆసరాగా నిలుస్తూ ఋణానుబంధాలు తీర్చుకుంటూ వారందరినీ మాష్టరు గారు సాయి మార్గంలో నడిపిన తీరు అమోఘం. ఉదాహరణకు తమను ఆశ్రయించిన విద్యార్థుల ఫీజులు, పుస్తకాలు, మెస్సు బిల్లులు కడుతూనే, చదువు పూర్తి అయిన కొందరితో 'స్కూలు ప్రారంభించి లేత వయస్సు నుంచే బాలల్ని సన్మార్గంలో నడిపించి సత్పౌరులుగా తీర్చిదిద్దమని, మరి కొందరిని వ్యవసాయం ద్వారా ఎన్నో జీవుల ఆకలి తీర్చవచ్చని, ఎవరినీ దేబిరించాల్సిన అవసరం లేకుండా స్వతంత్రంగా జీవించవచ్చని' ప్రోత్సాహించేవారు. ఒక సందర్భంలో "కిళ్ళీ కొట్లో పావలా బాకీ ఉన్నా మళ్ళీ జన్మ ఎత్తాల్సి వస్తుందోయ్" అంటూ నిర్లక్ష్య వైఖరి ఎంతటి

ప్రమాదకరమో తెలియచెప్పారు. ఇంకా K. N. ప్రసాద్ గారిని "మిలారేపా చీట్లపేక ఆడలా! ఏ మార్గం ఎన్నుకుంటే ఆ మార్గంలో ప్రయాణించాలి" అని హెచ్చరించటంలో గానీ, రఘురామరాజు గారిని "రాగ ద్వేషాలు జయించకుండానే శక్తులు సాధిస్తే పతనానికి దారి తీస్తుందని" వారించటం లో గానీ, ఇంకా మరెందరి అనుభవాల్లోనో "మార్గబంధువు" గా శ్రీ మాష్టరు గారి దిశానిర్దేశం చూస్తాం.

సాధక స్థితిలో తమను ఆశ్రయించిన వారిలో ప్రత్యేకంగా శ్రీ పెసల సుబ్బరామయ్య (సార్) గారిని వత్తిడి చేసి మరీ భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి చెంతకు చేర్చడం, తర్వాతి కాలంలో శ్రీ సార్ గొప్ప మహాత్మునిగా సర్వ సమర్థునిగా రూపొంది, మనందరినీ అక్కున చేర్చుకుని సన్మార్గంలో నడిపించటం కేవలం మన పూర్వ పుణ్యము, ఆ మహాత్ముల దయ మాత్రమే.

శ్రీ సార్ కూడా ఎంతో మందికి పై చదువులకి, వైద్యానికి, ఇల్లు సమకూర్చుకునేందుకు, ఇంకా ఎన్నో ఇతర అవసరాల కోసం వాళ్ళు తిరిగి ఇస్తారా ఇవ్వరా అనే ఆలోచన కూడా లేకుండా ధన సహాయం చేశారు. పైన చెప్పిన "ఏక ఏవ పరో బంధు ..." శ్లోకం లో వివరించినట్లుగా విషమ పరిస్థితుల్లో ఆధార పడదగ్గ ఏకైక బంధువు తానేనని ఎందరికో లెక్కలేనన్ని అనుభవాల్ని ప్రసాదించారు. ఉదాహరణకు తమ మోటార్లు కాలిపోవటానికి

శివరత్నమే కారణమని గొడవపడ్డ వాళ్ళని కిమ్మనకుండా చేశారు, చెన్నై వరదల్లో దిక్కు తోచని పరిస్థితిలో తనను ప్రార్ధించిన బట్టు శ్రీరామకృష్ణ కు అభయం ఇచ్చి రక్షించారు. బయటి ఆహారం సరిపడటం లేదుకనుక గొలగమూడి రాలేమన్న లక్ష్మక్క, వారి కుటుంబ సభ్యుల కోసం తమ ఇంటిలోని ఒక రూము ఇచ్చేసి స్వామి దర్శన సేవలకు వీలు కలిగించారు. తమను ఆశ్రయించిన వారి తప్పొప్పులని సరిదిద్దుతూ దమ్మపేట నాగేశ్వరరావు గారి చేత వడ్డీ వ్యాపారం మాన్పించారు. ఒక్క మాటతో బట్టుకి ఉన్న షేర్ మార్కెట్ పిచ్చి వదిలించారు, ఇంకా ఎంతో మందికి ఎన్నో అనుభవాలు ఇచ్చారు.

ఈ సంచికలో శ్రీ సార్ మనల్ని భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి పంచశీల సూత్రాలైన 'సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ' పాటింప చేయడం ద్వారా ఎలా కాపాడి రక్షిస్తున్నారో, సన్మార్గంలో నడిపిస్తున్నారో స్మరించుకుందాం.


🙏*******సద్గురు దేవా శరణం శరణం ********🙏


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## భక్తుల అనుభవాలు

బట్టు శ్రీరామకృష్ణ ఇలా తెలియచేస్తున్నారు:

2015 డిసెంబర్ నెలలో మా నాన్నగారి అస్థికలు ప్రయాగ-గంగ లో కలపడం కోసం విజయవాడ నుండి అలహాబాద్ కి (సంఘమిత్ర సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ అనుకుంటా) AC టికెట్స్ తీసుకున్నాము. ఆ ట్రైన్ రాత్రి 9:50 ని|| లకు బయలుదేరుతుంది, కనుక రాత్రి 7 గంటలకల్లా మేము (మా అమ్మ, మేనమామ, నేను) విజయవాడ స్టేషన్ కి చేరుకొని ఎదురు చూస్తున్నాము. కానీ platform announcement ముందుగా చూసుకోకపోవటం వల్ల ఆదరా బాదరా గా 10వ నెంబరు ప్లాటుఫారం వైపు ఆలస్యంగా బయలుదేరాము. మేము మెట్లు దిగి వెళ్లేసరికి ఆ వైపు చివరి పెట్టె లో ఉన్న guard పచ్చ జెండా చూపిస్తున్నాడు. మేము అక్కడినుండి AC భోగీలు ఉండే మొదటి పెట్టెల వైపు రెండడుగులు వేసేసరికి ట్రైన్ కదిలింది. మా అమ్మ మోకాళ్ళ నొప్పి వల్ల వేగంగా నడవలేదు, పైగా లగేజీల బరువు. ఏదోక పెట్టె లో ఎక్కుదామంటే స్లీపర్ రిజర్వేషన్ భోగీలతో సహా ఇసుక వేస్తే రాలనంతగా జనం కిటకిట లాడుతున్నారు. మా మేనమామ గారు కొంతదూరం పరుగెత్తి వెళ్లి ఏదో ఒక భోగీ లో ఎక్కేశారు. నేను guard ని request చేసినా చీవాట్లు తప్ప లాభం లేకపోయింది. కళ్ళ ముందే ట్రైన్

వెళ్ళిపోతోంది అని, మళ్ళీ ప్రయాణం ఎప్పటికి కుదురుతుందో / లేదో అని పిచ్చి టెన్షన్ తో ఆ విషమ పరిస్థితుల్లో పెద్దగా "సారూ...." అని శ్రీ సార్ ని తలుచుకుంటూ పొలికేక పెట్టాను. ఆ పరిస్థితిలో నిజానికి అంతకన్నా చేయగలిగింది కూడా ఏమీ లేదు. వెంటనే ట్రైన్ ఆగిపోయింది. చిత్రంగా 'physically handicapped' భోగీలో ఒక వ్యక్తి తలుపు తీసి మా అమ్మనీ, నన్నూ ఎక్కమన్నాడు. వెంటనే ఎక్కేసాము. నిజానికి జరిగింది ఏమిటంటే నేను శ్రీ సార్ ని పిలిచిన వెంటనే మా మేనమామ గారు తాను ఎక్కిన భోగీ లో ఎంతమంది వారిస్తున్నా వినకుండా chain లాగేశారు. మరుక్షణంలో పోలీసులు ఆయనను విచారించి ఏమీ అనకుండా వెళ్ళిపోవటం కూడా శ్రీ సార్ కృపే. అసలు ఇట్లాంటి పరిస్థితికి నా నిర్లక్ష్యమే కారణం అని నన్ను నేను తిట్టుకుంటున్నా, ఆ క్షణంలో కూడా సార్ కరుణ మాకు ఆశ్చర్యకరంగా స్ఫురించింది. మేము ఆ 'physically handicapped' భోగిలో ఎక్కబట్టి, మా అమ్మకు కొంచెం కూర్చోవటానికే కాకుండా నడుం వాల్చటానికి కూడా అవకాశం దొరికింది. అదే ఇంక వేరే ఏ భోగీ అయినా చాలా అవస్థ పడాల్సి వచ్చేది. తరువాత వచ్చే స్టేషన్ ల లో ఎక్కడ ఎక్కువసేపు ట్రైన్ ఆగుతుందో కనుక్కుని, ఆ స్టేషన్ లో దిగి మా AC భోగీ ఎక్కేసరికి తెల్లవారు ఝాము 4 గం|| అయ్యింది. ఇక ఆ తర్వాత ప్రయాణం అంతా సజావుగా జరిగింది.

అలహాబాద్ లో కార్యక్రమం ముగించుకుని కాశీ విశ్వేశ్వరుని దర్శనం కోసం బయలుదేరితే తోటి ప్రయాణీకులు అక్కడ అవసరమైన భోజన, వసతి సదుపాయాలు గురించి తెలిపారు. వారణాసిలో విశ్వేశ్వరుడు, అన్నపూర్ణ దేవీల దర్శనం చేసుకుని క్షేమం గా ఇల్లు చేరాము. సద్గురు ఆశీస్సులతో యాత్ర చేస్తే ఎంతో ఫలితం ఉంటుంది.

శ్రీ సుబ్బరామయ్య సార్ సాయి సుబ్రహ్మణ్యంని మార్గబంధువుగా నడిపించిన సన్నివేశాలు ఇక్కడ పంచుకుంటున్నాడు. శ్రీ సార్ స్మృతిరహిత ప్రసన్నులు, స్మృతిమాత్ర ప్రసన్నులు కూడా అని అనేక జీవిత సంఘటనలో అనుభవిస్తున్నారు. నిజానికి సద్గురువే తన జీవితాన్ని తన వారి చేతుల్లోకి తీసుకొని తనకు తెలియక ముందు నుండి నడిపిస్తున్న, తనతో కూడా ఉండి తనను మార్గబంధువుగా ఎలా ఉన్నారు అనే కొన్ని సన్నివేశాలను ఇక్కడ స్మరించుకుంటున్నాను.


1. చిన్నప్పుడే సాయి హార్ట్ లో హోల్ ఉండడం బాధాకరము, ఇబ్బందికరము అయినా అదే శ్రీ షిరిడి సాయినాధుని సద్గురువుగా తన కుటుంబానికి పరిచయం చేసింది. సాయికి ఆ పేరు కూడా పెట్టబడింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

2. ఆ తరువాత సాయి వాళ్ళ అమ్మగారికి శ్రీ సాయినాధుని పై విశ్వాసం కలిగించిన సంఘటన. వారు వైద్యవసతి లేని పల్లెటూరులో ఉన్నప్పుడు సాయి కళ్ళు తేలవేసేయడం, వేరే ఏ ఆలోచన రాక వాళ్ళ అమ్మగారు "సాయి, సాయి.." అని ప్రార్థించగానే సాయికి నయం కావడం. సాయికి కలిగిన అనారోగ్యాన్ని ఆసరాగా తీసుకుని వారిని సద్గురువు ఆయన దరి చేర్చుకోవడం.

3. శ్రీ భరద్వాజ మాస్టర్ దర్శనము కలిగినప్పుడు దమ్మపేట రమ్మంటే సత్సంగం చేసుకోమనడం ద్వారా దమ్మపేటలో సత్సంగం ఆరంభింపజేసి సాయికి చిన్నప్పుడే సాయినాధుడి, భరద్వాజ మాస్టర్ సాంగత్యము, వారి చరిత్రల పరిచయము అందించారు.

4. ఇంజనీరింగ్ చదివేటప్పుడు సాయి వాళ్ళ తమ్ముడు సాయిశివకు ఆరోగ్యము సరిగా లేని మిషన ఇష్టమైన పదార్థాన్ని వదిలి మాస్టారు వ్రాసిన చరిత్రలు ఒక అరగంట పారాయణ, కాకబలికి కృతజ్ఞతగా అన్ని జీవులలోని భగవంతునికి సమర్పించడము తో ఆరంభించి శ్రీ మాస్టారు "ఏది నిజము?" మొదలగు అన్ని మాస్టారి చరిత్రలు చదివించి, హృదయగతం చేయించి సద్గురు పై అవగాహనను హృదయగతం చేశారు.

5. అప్పుడు హాస్టల్లో తింటుండే సాయి, సాయిశివలకు సాయి అనారోగ్యం మిషన వారంట వారి ఇంట్లో వండుకునేటట్లు వారికి తెలియకనే ప్రేరేపించి చేయించారు.

6. తరువాత జాబ్ లో సాయి జాబ్లో చేరినప్పుడు మరల శ్రీ సుబ్బరామయ్య సార్ సాంగత్యం ప్రసాదించి తననే వండుకొని తినిచూడమని, దాని ద్వారా సాధన చక్కగా జరుగుతుందని శ్రీ సార్ వ్రాత మూలంగా కూడా సందేశం అందించారు. అలా చేయించారు.

ఇవన్నీ స్మృతిరహితప్రసన్నులుగా శ్రీ సాయినాధుడు, సద్గురువు అనుగ్రహించిన భాగ్యంగా భావించవచ్చు. మార్గబంధువుగా అడుగడుగునా ఏది అవసరమో అది ఆ పరిస్థితిని కల్పించి, ఆ బోధను అందించి, సాయి చేత ఆచరింప చేయడం కూడా మార్గ బంధువైన సద్గురు కృప.

శ్రీ సార్ పరిచయమయ్యాక "ప్రతి చిన్న విషయానికి గురువుపై ఆధారపడు" అన్న వాక్యానికి ప్రత్యక్ష ఆచరణ స్థాయికి తెలియకనే తనచే ఆచరింప చేయడం సద్గురు సామర్థ్యానికి, కృపకు, ప్రేమకు, వారి జ్ఞానానికి నిదర్శనము.

నిజానికి సాయి ఎవరితో పంచుకోలేని తన ఆలోచనలు గాని, భయాలు కానీ, ఆరాటాలు కానీ, సద్గురు కృపకు ప్రీతి కానీ అన్ని శ్రీ సార్ గ్రహించి వారి అద్భుత సామర్థ్యంతో వారి సాంగత్యాన్ని, ప్రత్యక్ష సన్నిధిని కూడా ప్రసాదించి నడిపించారు.

7. అనారోగ్య మిషన మరలా గొలగమూడి రప్పించుకోవడము, సాయి కోరికలకు - సద్గురు బోధ ఆచరణకు మధ్య గల మానసిక సంఘర్షణలో ఉన్నప్పుడు, కొన్ని నెలలు ఉండేలా చేసి పీహెచ్డీకి పంపించడం, అక్కడ మరల అనారోగ్యం మిషన్ వారం వారం వచ్చేలా చేయడము, చేసి సద్గురు సాంగత్యాన్ని తెలియకనే ఎంతో సన్నిహితంగా ప్రసాదిస్తూ ప్రసాదిస్తూ సాయికి ఆరోగ్యపరంగానూ, కోరికలకు - సద్గురు బోధ ఆచరణకు మధ్య గల మానసిక సంఘర్షణ నుండి బయటపడవేస్తూ శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రేమ సాంగత్యలచే వారి సమర్థతతో, ఎన్నో దివ్యానుభవాలనిస్తూ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ సద్గురుపై ఆధారపడేలా చేస్తూ ఆనందమార్గంలో నడిపించారు.


8. సాయి భయాలను నివారిస్తూ పీహెచ్డీ అయిపోయాక గొలగమూడి లో ఉండే ప్రేరణ ఇవ్వడమే కాక, పీహెచ్డీ అయిపోయాక సంవత్సరమన్న పైగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

గొలగమూడిలో ఉండే భాగ్యాన్ని శ్రీ సార్ సన్నిధిలో, స్వామి సన్నిధిలో ఉండే భాగ్యాన్ని కలిగించారు.

మార్గబంధుడిగా ఇంతటి దివ్యాస్తిని ఈ జీవితానికి అనుగ్రహించగలిగింది సద్గురువు కాక మరి ఇంకెవరు?

9. తరువాత ధర్మాచరణ పేరిట పై చదువులకు ఫ్రాన్స్ పంపి తర్వాత ఉద్యోగము కేరళలో వచ్చేలా చేసి శ్రీ సార్ వారి సర్వజ్ఞత్వము, సర్వసమర్థత్వము ప్రకటమయ్యే అనుభవాలను పొడుగునా ఇస్తూ నెల నెల గొలగమూడి వచ్చేలాగా ప్రేరణ పెట్టి వారి సన్నిధికి దూరం కాకుండా వారే చూసుకున్నారు.

10. తరువాత తిరుపతిలో ఉద్యోగాన్ని ప్రసాదించి శ్రీ సార్ ఇదివరకు లెటర్ లో వ్రాసిన రీతి "నువ్వు దూరంగా ఉంటే తరచు రాలేవు కదా! అందుకని స్వామి వారు ఇలా దగ్గరగా ఉంచారు" అన్నట్లు అనుగ్రహించారు.

ఉద్యోగంలో కూడా సాయికి అవసరమైన సామర్థ్యము, ప్రేరణ ఇచ్చిన నడిపిస్తున్నారు.

సాయి వాళ్ళ అమ్మగారికి సాయి ఆరోగ్యం పట్ల, సాయి భవిష్యత్తు పట్ల ఉన్న బెంగల్ని తొలగించి, నిరంతరం నేను తోడుండి నడిపించిన భాగ్యం

ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా అనుభవించి ఆనందించమన్నట్లు తృప్తిని ప్రసాదించారు.

ఇప్పటికీ సమాధి అనంతరం కూడా శ్రీ సార్ కోరిన వెంటనే అవసరమైన సందేశం అందించడం, ప్రత్యక్ష సన్నిధి లేని కొరతను తొలగిస్తూ, కోరకనే నిరంతరము తోడుండి ఊహించని రీతిన అవసరమైన మార్పులన్నింటినీ చేస్తూ ఉండడ మార్గ బంధుడైన సద్గురుని కృప మాత్రమే. అట్టి సద్గురుని నిరంతరం గుర్తుంచుకొని, వారికి కృతజ్ఞతగా వారి సేవ చేయించుకోమని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

31-7-2004

- కాంటీన్ లో తినుబండారాలు తినకుండా ఉండాలి. తినకూడదు. అలా తినడం వల్ల వారి సంస్కారాలు వస్తాయి. పని ఎగ్గొట్టాలని చూడటం, సెక్స్, వాదులాటలు, నువ్వే పని చేయవచ్చు కదా.. ఎక్స్ట్రా వీటివల్ల మనం కూడా అలా తయారవుతాము.
- ఫుడ్ మీద కంట్రోల్ ఉండాలి లోపలికి ఏ ఫుడ్ వెళుతుందో గమనించాలి ఇంట్లోనే చేసుకుంటే సరి!

- ఆకలి వేసినప్పుడు కొంచెం తింటే సరి!
- మాయ కబళించడం అంటే అదే: ఏది చూస్తే అది తినాలనిపించడం.
- గురుస్తుతి చేయాలి. ప్రతిరోజు ఎన్ని అనుభవాలు ఇచ్చాడు అని గుర్తు ఉంచుకుని స్వామికి ఏమి పని చేస్తున్నామని గుర్తు చేసుకోవాలి.
- నామస్మరణ చేస్తూ ఆహారం తీసుకోవాలి. నామస్మరణ చేయాలని అలా యుద్ధం చేస్తూ ఉంటే అలవాటు అవుతుంది. లేకపోతే ఏమీ ఉండదు.

7-8-2004

- స్వామి చెప్పినట్లు కొంచెం అయినా ఆచరిస్తే సరి!

14-8-2004

- బుద్ధి బలం ఎక్కువ కావాలి, మనసు బలం తక్కువ కావాలి!
- బుద్ధిబలం ఎక్కువైతే మనసుని కంట్రోల్ చేయవచ్చు.
- స్వామిని బుద్ధిని ప్రకాశింప చేయమని ప్రార్థించాలి.
- బుద్ధికి విచక్షణా జ్ఞానం ఉంది.

19-8-2004

- శరీరం, మనస్సులను గుడ్ కండిషన్ లో ఉంచుకోవాలి.
- పని క్షుణ్ణంగా చేయాలి. అలా చేస్తే ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తన దగ్గరకి స్వామి లాక్కుంటాడు.
- స్వామి కోరేది కృతజ్ఞతా భావం!
- రోశరెడ్డి ఏమి చూసి స్వామి సేవకు అంకితమయ్యాడు?
    - తేలు నొప్పి మాట మాత్రం చేత తగ్గించడం, ఏమాత్రం శక్తులు ప్రకటించకపోవడం మొదలైనవి తలుచుకొని ఈయన ఎంత గొప్పవాడు, అలా మాట మాత్రం చేత అన్ని చేయగలుగుతున్నారంటే మహాత్ముడేనని అభిప్రాయం నమ్మకం కలిగింది.
- ఇంత దూరం స్వామి కోసం వచ్చారు. ధుని దగ్గర ప్రదక్షిణలు చేయండి అని చెప్పారు. ధుని దగ్గర జరిగిన అనుభవాలు
    - రవికుమార్ సార్ ఉద్యోగం సరిగ్గా చేయట్లేదని బాధపడటం! ధుని దగ్గర ఉండమని సార్ చెప్పారు. మూడు గంటలు ధుని దగ్గర ఉన్న తర్వాత రవికుమార్ సార్ ఎంతో ఉత్సాహంగా రావడం!

- (శేషయ్య తప్పిపోయినప్పుడు!) అమ్మగారికి అగ్ని అఖండ దీపం రూపంలో దర్శనం ఇవ్వటం

17-9-2004

- ప్రసాద్ బెంగళూరు నుండి తిరుపతి వోల్వో బస్సులో చోరీ చోరీ సినిమా చూశాడు. ఆ తరువాత ఉదయం అతను సార్ దగ్గరికి వెళితే సార్ “రాత్రి నిద్ర లేదు. మీరు వచ్చినప్పుడు పడుకునే ఉన్నాను. ఏమనుకోవద్దు” అని అన్నారు. తర్వాత సార్ దగ్గరికి వెళ్లి "సార్ సినిమాలు చూడకూడదని ఉన్న చూడటం జరుగుతోంది" అని ప్రసాద్ చెప్పాడు. "అందువలననే రాత్రి మీకు నిద్రపట్టలేదా సార్" అంటే అవునని తలకాయ ఊపారు. అలా చూడటం తప్పే అని సార్ చెబుతూ సొల్యూషన్ కూడా చెప్పారు.
    - గోధుమలు పచ్చి శనగలు తీసుకొచ్చి ఒక్కొక్కటి తీసి నామం చెబుతూ ప్రక్కకి తీసి పెట్టుకోవాలి. అలా ప్రక్కకి తీసినవి స్వామికి ధునిలో సమర్పించాలి. ధునిలో వేస్తే మంచిది. పాప కర్మ స్వామి తీసేస్తాడు ఇలా చేస్తున్నప్పుడు స్వామి రూపం చెదరకుండా చూసుకోవాలి.
    - తప్పుడు పనులు చేస్తే సార్ ని గాయపరిచినట్లే లెక్క!

- ○ టీవీ చూడటం తప్పు!
- ○ పేకాట ఆడటం తప్పు!

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

Om

గొలగమూడి

17-9-04

Dear Siva,

ఏమీ అధైర్య పడవద్దు. పెళ్ళికి వెళ్లి అక్కడ భోజనాలు వాళ్ళు వండింది తిని ఉంటావు. వాళ్ళ సొమ్ము తిన్నా ఇబ్బందే ! ఇది స్వామి వారి ఆజ్ఞ అని ఎక్కడైనా నీ సొమ్ము నీవే వండుకొని తిను. అది సాధించాలంటే లోకాన్ని, బంధువులను, స్నేహితులను వదులుకోమని చెప్పను, కానీ వాళ్ళేమను కుంటారో అనే భావం తీసేసుకోవాలి.

Don’t care for the world. Go ahead as your will says –

శ్రీ సుధీంద్ర బాబు గారి మాట అక్షర సత్యం. చాక్లెట్లు, బిస్కెట్లు, కేకులు, పూర్తిగా మానేయ్. పండ్లు తిను, పాలు త్రాగు, అన్నం చేసేటప్పుడు, అంటే కూరలు తరిగే టప్పుడు – తినేటప్పుడు ఆకలి రూపంలో ఉన్న పరమాత్మకు సమర్పిస్తున్నాము. నామస్మరణ లేకుండా తింటే వారు స్వీకరించరని జాగ్రత్తగా నామస్మరణ చేయి. కాకబలికి సమర్పించి తినడం.

మొన్న పెండ్లిలో జరిగిన తప్పులకు ప్రాయశ్చిత్తంగా రోజుకోక పూట ద్రవాహారం తీసుకొంటాను, అలా మూడు రోజులు ఉంటానని చెప్పుకో.

**బలహీనమైన మనస్సుకు చాంచల్యము ఎక్కువ, బలముగల మనస్సుకు చాంచల్యము తక్కువ.**

"ఇంద్రియాణాంహి చరతాం యన్మనోను విధీయతే – తదస్య హారతి ప్రజ్ఞాం వాయుర్నవ మివాంబసి" అన్న గీతా వాక్యాన్ని ఆధారంగా యోచించు.

**విద్యార్థి లక్షణాలు :- జీర్ణ వస్త్రం – కాక దృష్టి – బకధ్యానం – మితాహారం గుర్తు పెట్టుకో .**

నీ ప్రాజెక్ట్ పని ముఖ్యం. నీవు ఇక్కడకు రాకుంటే నష్టం లేదు. సాయి మద్రాసులో ఉన్నాడు. శుక్రవారం వస్తాడేమో ! అమ్మ కూడా మద్రాసు వెళ్లారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో పె. సు.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

OM

గొలగమూడి

21-05-05

Dear Sai !

నీవు 16, 18 తే వ్రాసిన లెటర్ లు చేరాయి. పిండి తినడం లాంటి extrems వద్దు. మితాహారం పెట్టుకో, తినేటప్పుడు విధిగా నామం చెబుతూ తిను. అమ్మను చెప్పమను (పెద్దగా). నీవు మరచి పోయినా ఆమె చెప్పేటప్పుడు గుర్తు వస్తుంది. బుద్ధి కుదురుగా లగ్నం కావాలంటే మితాహారం తప్పకుండా ఉండాలి. ఇష్టమొచ్చినట్లు తినకూడదు. **మన నాలుకే, చాపల్యమే మనలను శ్రీ స్వామి వారి ఆజ్ఞలను పాటించకుండా**

**చేస్తుంది. నిద్రలేవగానే నా మితాహార నియమం మీరే పాటింప చేయండి తండ్రీ అని ప్రార్థించు. హృదయంతో ప్రార్థించు. శ్రీ స్వామి వారు తప్పక చేయూతనిస్తారు. ఇది నా అనుభవం.** అసలు భయపడకూడదు. అయ్యో నేనిలా అయిపోయానే అనుకోకూడదు. కావాలంటే పూర్వం కంటే గొప్పగా కఠోర నియమపాలన చేయగలను అనే ధీమాతో ఉండు. శ్రీ స్వామి సత్యసంధుడు. నీకు తప్పక సహాయం చేయమని ప్రార్థిస్తున్నాను.

పే. సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## సార్ సత్సంగం

http://saimastersevatrust.org/Speeches/WorkIsWorship.mp3

22 నిమిషాల : 20 సెకండ్ల నుండి

నగేష్: తినటం రుచికే సార్! శక్తి సెకండరీ సార్!


సార్: రుచి కోసం కాదు! బాడీ ని ఆక్టివ్ చేసుకోవటానికే! బాడీ ని ఆక్టివ్ చేసుకుని వర్క్ చేసుకోవటానికే ఆహారం! శరీరం ఫంక్షన్ చేయటానికే! ఎందుకు చెయ్యాలి ఫంక్షన్? ఆయనకు సేవ చేయాలా! ఆయనకు సేవ చేయకుంటే ఈ లోపలకు రాడు ఆయన! ఉంటాడు dormat గా ఉంటాడు! పేడ తట్ట బోర్లించుకుని ఉంటాడు. ఈ పేడ తట్ట పగలకొట్టటానికి అన్నమాట ఆయనకు సేవ చేయటం! అసలు ఎందుకు పని చెయ్యాలి ఈ శరీరంతో? ఒకడికి ఆఫీస్ లో పని ఇచ్చినాడు. నాకు పుస్తకాలు వ్రాసే పని ఇచ్చినాడు. ఒకడిని చిమ్మమంటాడు. ఒకడికి కరెంట్ లో ఉండే ప్లగ్గులు తీసెయ్యమంటాడు. కరెంట్ మారుస్తూ ఉండలా ! మార్చే పని చెయ్యమంటాడు. అవన్నీ దేనికి? ఆయన విశ్వ యజ్ఞం చేస్తున్నాడంటా, దానిలో మనం అంతా సమిధలుగా ఉపయోగ పడాలని! ఈ గాడిద కొడుకు, కరెంట్ తీసేసే వాడు ఎన్ని ట్రబుల్స్ చేస్తున్నాడో చూడు! 5:45AM కి పోతుంది కరెంట్ ఒకరోజు, ఒకరోజు 6:30AM దాకా ఉంటుంది. ఎప్పుడు అని? 5:30AM కా 6:30AM కా 6AM కా ఏదీ తెలియదు అనమాట! మినపప్పు నీళ్లలో పోసుకుంటే ఉండదు అన్నమాట.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఎప్పుడు రుబ్బుకుంటూ కూర్చోవాలా! వ్రాసుకుందామని పేనా పెట్టుకుంటే టప్ అని లైట్లు పోతాయి. ఇప్పుడేమి వ్రాస్తాములే ఇప్పుడు లైట్లు పోతాయిలే అని ఉంటే ఆమైన వెలుగుతూ ఉంటాయి. వాడు చేసే పని చిన్నదే! అందరినీ ఏడిపిస్తున్నాడు. దొంగ నా కొడుకు! మరి చూడు నాకు తెలియకుండానే దొంగ నా కొడుకు అన్నా నేను. అంత బాధ వేస్తున్నది అనమాట! వాడు చేసే పని చిన్నదైనా ఆ చిన్న పనైనా సరిగ్గా చేస్తే కదా! టైం షెడ్యూల్ లేదు! ఇంటాక్సీకేషన్! తాగడం, వాడు ఇష్టమొచ్చినట్లు చేయటం, కావాలంటే ఒక 100 రూపాయలు  కొట్టేసేది పై ఆఫీసర్ ఎవడన్నా ఉంటే! ఏమిరా నీవు సరిగ్గా చెయ్యట్లేదు? లైట్లు ఆపట్లేదు ఇట్లా ఇట్లా అని వాడు అంటే వాడికి ఒక రవ్వంత ఇస్తే ఒక బుడ్డి ఇస్తే వాడు కూడా అహహా అంటాడు. అయిపోయే! ఈ వ్యవహారం allow చేసినాడు అనమాట!

ఆ ఇచ్చిన టైం కరెక్టుగా పని చెయ్యాలి అనమాట! రుచి కోసం తినటం కాక ఆయన సేవ చేస్తే మనకి (పేడ)గంప పగిలిపోద్ది! దీపం పైన ఉండే పేడ తట్ట పగిలిపోద్ది! కాబట్టి ఆ దీపం మీద ఉండే పేడతట్ట పగల కొట్టడానికి మనకిచ్చిన పని చెయ్యాల! చేసినప్పుడు అప్పుడు మనం వెలుగుతాం!

లేకపోతె వెలిగేది ఉండదు. ఎట్టా వెలిగిద్ది పేడతట్ట అట్లనే ఉంటుంది. పేడ తట్ట పగలకొడితే కదా! పగల కొట్టే దానికి పని చేయాలా! **మన పనే మనం పగలకొట్టే దానికి! వాడిచ్చే జీతానికి కాదు పని! వెయ్యి రూపాయలు ఇస్తున్నాడయ్య! చంపుతున్నాడు లంజాకొడుకు ఉదయం నుండి సందె వేళా దాకా! వెయ్యి రూపాయలు ఏమి చేస్తాము అయ్యా! నీ పేడ తట్ట పగల కొట్టు కోవటానికి అయ్యా! డబ్బులు కోసము, నువ్వు తినే దానికి కాదు!! పేడ తట్ట పగలకొట్టు కోవటాని పని! పని క్షుణ్ణంగా చెయ్యి! నీది పగలకొడతా! కనుక మనం ఆ పని చేసేదానికే కానీ!** **(సశేషం)**

## మహాత్ముల వాక్యాలు

శ్రీ భరద్వాజ మాస్టర్ రచించిన సాయి సన్నిధిలో శ్రీ సాయి దీక్షిత్ తో "ఇక్కడి నుంచి కూడా ఒక మార్గం ఉంది", "మార్గంలో చాలా పులులు, సింహాలు ఉంటాయి" అని చెప్పి సంభాషిస్తారు. "మార్గదర్శి తోడు ఉంటేనో" అని అడుగుతారు దీక్షిత్. "అలా అయితే ఏ ప్రమాదం లేదంటూరు" శ్రీ సాయి. శ్రీ సాయిసన్నిధి లోని శ్రీ సాయి - దీక్షిత్ ల సంభాషణ ఇచ్చట స్మరించుకుందాము.

ఇతడింత అచంచలమైన విశ్వాసంతో సేవించాడు గనుకనే ఎవరికీ లభించని మహాభాగ్యం యితడికి లభించింది. సాయి యెంతటి సమర్థులైనా, సద్గురువైనా ఆయన ఆ విషయం బాహాటంగా అంగీకరించి ఎవరితోనూ అలా మాట్లాడలేదు. అట్టిది దీక్షిత్‌కు మాత్రమే దక్కింది. ఒకరోజు అతడు బొంబాయికి బయలుదేరుతూ బాబాను సెలవు కోరాడు. ''వెళ్ళు'' అన్నారు బాబా. ఆ ప్రక్కనున్న ఒకరు భావయుక్తంగా, ''బాబా, ఎక్కడకు వెళ్ళాలి?'' అని అడిగాడు. బాబా అతడి భావం గుర్తించి, ''పైకి!'' అన్నారు. భగవంతుని వద్దకని వారి భావం. ''ఎలా వెళ్ళాలి?'' తిరిగడిగాడా భక్తుడు. ''ఎన్నో చోట్ల నుండి ఎన్నో మార్గాలున్నాయి. ఇక్కడినుండి గూడా ఒక మార్గమున్నది. కాని ఆ మార్గంలో ఎన్నో అడ్డంకులు, పెద్దపులులు, ఎలుగుబంటులు వున్నాయి అజాగ్రత్తగా వున్నామో ఆ ప్రక్కనే వున్న అగాధంలో పడిపోతాము!'' అన్నారు బాబా. ''మార్గదర్శి తోడుంటేనో?'' అన్నాడు దీక్షిత్. ''అప్పుడు మాత్రం ఎట్టి ప్రమాదమూ, కష్టమూ వుండదు. ఎలుగుబంట్లు, పెద్దపులులు ప్రక్కకు తొలగిపోతాయి'' అన్నారు బాబా. తమ నాశ్రయిస్తే భద్రంగా గమ్యం చేరవచ్చుననీ పరోక్షంగానైనా ఆయన బైటపడి చెప్పిన అతి కొద్ది సందర్భాలలో యిదొకటి. దానిని పొందే భాగ్యం దీక్షిత్‌కే లభించింది.


------- సద్గురు దేవా శరణం శరణం --------


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## 🙏శ్రీ సుబ్బరామయ్య సార్ ఆరాధన విశేషాలు 🙏

## (09-06-2023; శుక్రవారం)

ఉదయ హారతి - రుద్రాభిషేకం





శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి





శ్రమతో
తో కైవల్యం

నివేదన - సిద్ధం చేసే సేవ - ఉపాహారము





శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి





## సత్సంగం - శ్రీ సార్ తత్వంలో మునగటం




సాయి గారు, ప్రతాప్ గారు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి




లక్ష్మి గారు



జగదీశ్ గారు











దారా జయమ్మ గారు



నారాయణ గారు



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి



విజయ లక్ష్మి గారు




కోటేశ్వర రావు గారు



శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి



భాను గారు

శ్రీ సార్ కు షోడశోపచార పూజ





శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి













## మధ్యాహ్న ప్రసాద వినియోగము







శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# సత్సంగం - శ్రీ సార్ స్పీచ్, లేఖలు, జీవనం, సార్ తో అనుభవాలు





శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి





మదన్ గారు



నాగ లక్ష్మి గారు



శివరత్నం గారు



మేదినీ దేవి గారు




అనంత లక్ష్మి గారు

శ్రీ సార్ తో గ్రామోత్సవం: బ్రహ్మం గారి మఠం, సాయి మాస్టర్ విద్యాలయం, ఆనంద ఆశ్రమం సందర్శనం















సాయి శివ గారు

# శ్రీ సార్ సన్నిధిలో పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు





పిల్లలతో సత్సంగం





పిల్లలతో నగేష్ గారు



శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ (సార్) పాదుకలు